1

# పరిచయం

## 1 యోహాను

యోహాను మొదటి పత్రిక, లేదా ఉత్తరం పాఠకులను ప్రోత్సహిస్తూ వారికి అభయమిస్తూ వ్రాయబడింది. అదేమనగా వారు హత్తుకొనియున్న నమ్మకమైన విశ్వాస్యత, స్పష్టమైన సత్యమెంతో గొప్పదని, ఆ నిశ్చయతను అభయాన్ని వారికి స్పష్టంగా తెలియచేయడానికి రచయిత అనేక అంశాలను అవలోకనం చేస్తున్నాడు. గతాన్ని సింహావలోకనం చేయడానికి అతడు అనుసరిస్తున్న విధానం గమనించినట్టయితే అది ఒక సంగీత విద్వాంసుని విధానంగా ఉన్నది. సంగీత విద్వాంసుడు ఒక స్వరకల్పన కల్పించిన తర్వాత ముందుకెళ్ళుతూ అనేకసార్లు గతంలోని మౌలికమైన స్వర ధ్వనుల పై మనసుంచి తరచుగా వాటిని అవలోకనం చేస్తూ స్థిర ధ్వనుల సంగీతాన్ని రూపొందిస్తాడు. అది యోహాను విధానం. ఈ సంగీతాలంకారాలను అదే రీతిగా అనుసరిస్తు మనం దీనికి “అనుబంధంగా” ఉన్న రెండు చిన్న పత్రికలు, 2 మరియు 3 యోహాను పత్రికల్లో కూడ యోహాను మొదటి పత్రిక కలుపుతున్న అంశాలు కనిపించడం గమనిస్తాం.

ఈ పరిచయంలో కొన్ని పరిచయ ప్రశ్నలను మనం పరిశీలిద్దాం: “ఈ పత్రిక లేంటి?”; “వాటిని వ్రాసిందెవరు?”; “అవి ఎప్పుడు మరియు ఎందుకు వ్రాయబడినవి?”

### రచనా విధానం

మొదటి యోహాను పత్రిక ఒక “సాధారణమైన పత్రిక”గా[1] ప్రత్యేకించబడింది. ఇది ఒక సంఘానికో లేదా కొన్ని అనుబంధ సంఘ సముదాయాన్ని ఉద్దేశించి వ్రాయబడినవి కావని చెప్పడానికి ఎలాంటి ఆస్కారాలు లేవు.[2]

ఎలాగైతేనేం, యోహాను మొదటి పత్రిక ఒక ఉత్తరంలాంటిది కూడ కాదని అర్థమవుతుంది. ఎందుచేతనంటే, ఒక ఉత్తరానికుండవలసి ప్రారంభ సంబోధన లేక ముగింపు దీంట్లో కనబడదు. అందువల్ల క్రొత్త నిబంధనలో ఉన్న ఇరవై పత్రికలకంటె యిదొక విభిన్నమైనదిగాయున్నది.[3] పౌలుకు సంబంధించిన పత్రికలు (రోమీయులకు వ్రాసిన పత్రికనుండి ఫిలేమోను వరకు) గమనించినట్టయితే ప్రతిదానిలో పత్రికా ప్రారంభ వాక్కులు, పత్రికకు కావలసిన ముగింపు మాటలు ప్రతిదాంట్లో కనబడతాయి. హెబ్రీ పత్రిక విషయంలో దాని రచయిత ఎవరన్నది లేదా ఆ పత్రిక ఎవరిని ఉద్దేశించి వ్రాయబడినది ప్రారంభంలో కనబడదు గాని ముగింపు మాత్రం ఒక ఉత్తరం విధానంలో కనబడుతుంది. యితర సాధారణ పత్రికలన్నియు అవి ఎవరు వ్రాశారో, ఎవరికి ఉద్దేశించి వ్రాయబడినవో అన్న విషయాలు ఎంతో స్పష్టంగా తెలుపుతున్నాయి. యోహాను మొదటి పత్రికను చూచినట్టయితే, అది ఎవరు వ్రాశారో ఎవరికి వ్రాశారో తెలియడం లేదు, మరియు అది ముగింపు శుభాకాంక్షలతో ముగియడం లేదు.

ఏదెలావున్నా, అది మాత్రం ఒక ఉత్తరంగా పరిగణింపబడినట్టుంది. ఈ పత్రికలో ఒక

దగ్గర "నేను మీకు వ్రాశాను" అనియు లేదా "నేను మీకు వ్రాస్తున్నాను"[4] అని ఉండడం చదువగలం. క్రొత్త నిబంధనకు సంబంధించిన పరిచయంలో యిలా ఉంది,

> ... పాఠకులతో తనకున్న అనుబంధాన్ని రచయిత కనబరుస్తున్నాడు, దానితో చారిత్రాత్మక వాస్తవాలను సమ్మిళితం చేస్తున్నాడు (ఉదాహరణకు, 2:19). ఇది ఈ పత్రికను గురించి ఎలాంటి అభిప్రాయం కలిగిస్తుందంటే ఇది ఒక ఖచ్చితమైన సంపుటగా సంకలనంగా లిఖించబడలేదుగాని, ఏదో ఒక సమాచార పత్రంగా మాత్రమే వ్రాయబడింది లేదా అంతటా ఉన్న క్రైస్తవ లోకానికి ఒక కరపత్రంగా మాత్రమే వ్రాయబడింది. *ఇది ఒక సంఘంలో లేదా అనేక సంఘాల్లోని సభ్యులముందు చదవడానికి ఉద్దేశించబడినదని గ్రహింపనగును.*[5] (నొక్కి చెప్పింది నాది.)

## ప్రమాణికత్వం[6]

ఇతర సామాన్య పత్రికలకున్న ప్రత్యేకతనే యోహాను మొదటి పత్రిక కూడ సంతరించుకొంటుంది. నాల్గవ శతాబ్ద ప్రారంభ కాలంలో ఇసూబియస్ అనే వేదాంతి ఇది తన సమకాలికులు సైతం ఒప్పుకుంటున్నారని నొక్కి వక్కానించాడు, "అంతే కాదు, అంతకంటె పూర్వికులు సైతం ఒప్పుకున్నారు, అంగీకరించారని కూడ"[7] సూచించాడు.

## గ్రంథకర్త

ఈ పత్రికను ఫలానివారు వ్రాశారు అన్న విషయంలో తర్జనభర్జనలున్నప్పటికి, యోహాను మొదటి పత్రిక మాత్రం యోహాను వ్రాసిందేననియు యోహాను సువార్త కూడ అతడే వ్రాశాడనియు, యింకా రెండు పత్రికలు, ప్రకటన గ్రంథం కూడ అతడే వ్రాశాడన్న వాస్తవం సర్వాంగీకార యోగ్యం. యేసు ఎన్నుకొన్న శిష్యులలో యోహాను ప్రథముడు. ఇతడు యితని సోదరుడైన యాకోబు, జెబెదయి కుమారులు, వీరికి "ఉరుమెడివారు" అన్న పేరు కూడవున్నది. వీరు జాలరులు. యేసుకు అతి ప్రియులైన ముగ్గురులో యోహాను ఒకడు (పేతురు, యాకోబులతో పాటు ఒకడు). వీరు అనేక ప్రత్యేక సందర్భాల్లో యేసుతో కూడవున్నవారు. "యేసు ప్రేమించిన శిష్యుడని" యోహానుకు మరో ప్రత్యేకమైన గుర్తింపు పేరున్నది (యోహాను 21:7, 20). అంతేగాక యేసు మరణించక మునుపు తన తల్లియైన మరియ యొక్క బాధ్యత ఈ యోహాను భుజస్కందాలపై ఉంచాడు. ఒక హత సాక్షికాకుండ సహజ సిద్ధమైన మరణం యోహానుకు సంభవించిందన్న సత్యాన్ని బట్టి యితర అపొస్తలులకంటె ఒక ప్రత్యేకత యితనిలో ఉన్నది. గ్రంథాల ఆధారం, సంప్రదాయాలనుబట్టి చూస్తే అతడు 90 సంవత్సరాలకు పైగా వయస్సువరకు బ్రతికినాడని తెలుసుకోవచ్చు. యోహాను 1వ పత్రికకు అతడే రచయిత అని నిరాక్షేపంగా తెలుసుకోవచ్చు.

*బాహ్యా సంబంధమైన ఋజువులు.* యోహాను మొదటి పత్రిక రచయిత యోహానే అనడంలో ఎలాంటి ఆక్షేపములేదు. చరిత్రకారులు, వేదాంతులైన ఇసూబియస్, పాపియాస్, యోహాను మొదటి పత్రికను అంగీకరించారు, వాడుకున్నారు. అంతేకాదు ఇరేనియస్ అలెగ్జాండ్రియ వాడైన క్లైమెంతు, టెరెటూలియస్, యింకా యితర రచయితలు సైతం అనగా మూరుటోరియన్ కేనన్‌కు సంబంధించినవారంతా ఈ పత్రిక యోహానుగారు వ్రాసిందేనంటూ ముక్త కంఠంగా తెలుపుతున్నారు.[8]

*అంతరంగిక ఋజువులు* యోహాను సువార్త మరియు యోహాను మొదటి పత్రికకు ఒకే ఒక రచయిత అన్న భావం ఎంతో సముచితమైనదైయున్నది. “దాంట్లో వాడిన పదజాలం, వ్రాసిన శైలి, ఈ రెండింటిలో వ్రాయడంతో, అనగా యోహాను సువార్త , యోహాను పత్రికల్లోని అంశమైన, ఉద్దేశమైన, రచయిత విధానాన్ని బట్టి చూస్తే ఒకటిగానేయున్నది.”[9] దీనికి కారణంగా, కనిపించే ఋజువులను బట్టి నాల్గవ సువార్తయైనటువంటి యోహాను సువార్తలోని వివరాలు అపొస్తలుడైన యోహానే వ్రాశాడని, అంతేగాక యోహాను మొదటి పత్రిక కూడ అతడు వ్రాశాడని నిరూపించబడుతుంది.

యోహాను రచయిత అనడంలో *కొన్ని ప్రత్యామ్నాయాలు* “యోహాన్నీ కమ్యూనిటీ” అనే సిద్ధాంతం యోహానుకు సంబంధించిన పుస్తకాలను (గ్రంథాలను) అతనికే అనుబంధం చేయడానికి బాధ్యత వహిస్తుంది. ఉదాహరణకు *న్యూ ఆక్స్‌ఫర్డ్ అనొటిటేడ్ బైబిల్,* “యోహాను 1వ పత్రికను గురించిన పరిచయంలో యిలా అంటుంది, ఇది ఒక ఆచారపరంగా ఒక ఉత్తరముగా పిలువబడుచున్నప్పటికి, యోహాను మొదటి పత్రిక ఒక వ్యాసాంగము లేదా ప్రసంగ సందేశంగా ఏ ఉపాధ్యాయుడు వ్రాశాడో తెలియని రీతగా ఎవరినుద్దేశించి వ్రాయబడిం దంటే, యోహాను సమాజం వారికి వ్రాయబడింది.”[10] అది “ఆచారపరమైనదిగా ఉంది” అని ఎవరో ఒక అనామకుడైన బోధకుడు లేక ఉపదేశకుడు వ్రాశాడు అంటే యిక ఆచారపరంగా రచయిత ఎవరు అన్నదానికి ఎలాంటి బలమైన ఋజువు కనిపించడం లేదు. ఆ పుస్తకంలో రచయిత ఉపయోగించిన వ్యక్తిగత ధోరణి, పాఠకులతో రచయితలకున్న అనుబంధం. మరియు యేసు ప్రభువును వ్యక్తిగతంగా ఎరిగియున్నాము అనేవారిలో నేను కూడ ఒకణ్ణి అని రచయిత స్పష్టంగా చెప్పడం (1 యోహాను 1:1–4) మరియు ఆ ఉత్తరంలోని అధికారపరమైన భాషా శైలిని గమనించినట్టయితే “ఎవరో అనామక ఉపదేశకుడు” వ్రాశాడు అనేదానికి ఎలాంటి ఆస్కారం కనిపించడం లేదు. కాని అది అపొస్తలుడైన యోహానే వ్రాశాడు అతడే దాని గ్రంథకర్త అని స్పష్టమైన ఋజువులు కనిపిస్తున్నాయి.

## రచన వ్రాయబడిన కాలం మరియు స్థలం

యోహాను తన చివరి దినాలను గడిపిన ఎఫెస్సీ పట్టణమునుండి బహుశ తన మూడు పత్రికలను వ్రాసియుండవచ్చు.[11]

యోహాను సువార్త తరువాతనే మొదటి యోహాను పత్రిక వ్రాయబడిందంటారు. ఒకదానికంటే, మరొకటి ముందుగా వ్రాయబడిందనుటకు ఏ మంచి కారణం కనిపించదు. క్రీ.శ. 85–95లో మొదటి యోహాను పత్రిక వ్రాయబడిందని అనేక అధికారాలు సూచిస్తున్నాయి.

## పొందినవారు

ఎవరిని సంభోదిస్తూ వ్రాయబడిందో అన్న విషయం ఈ పత్రికలో స్పష్టంగా గుర్తింపబడడం లేదు. వాస్తవానికైతే అది క్రైస్తవ లోకానికి వ్రాయబడిందే. మరో అసలైన వాస్తవం ఏమంటే, ఈ క్రైస్తవులు తప్పుడు బోధకుల, వారి తప్పుడు బోధలవల్ల తబ్బిబై దిక్కుతోచని స్థితిలో ఉన్నారు, అలన్ బ్లాక్ అనే పండితుడు, “ఈ పత్రిక ఏదో ఒక స్థానిక సంఘానికి వ్రాయబడింది లేదా ఎఫెసీ పరిసర ప్రాంతాల్లోని కొన్ని సంఘాలకే వ్రాయబడింది,

అంతేకాని సార్వత్రిక క్రైస్తవలోకానికి వ్రాసింది కాదు" అని అంటున్నాడు.[12]

దానికితోడుగా, మరో వాస్తవమేమంటే, రచయిత గురించి ఎవరో అనే స్పష్టత మనకు లేకపోయినప్పటికి, పాఠకులకైతే దాన్ని వ్రాసిన గ్రంథకర్త ఎవరో తెలుసు, మరియు ఆయన ఎవరితో సత్సంబంధాలు కలిగియున్నాడో కూడ తెలుసు. ఇంకా లోతుగా చూస్తే అతడు వారికి తండ్రితో సమానుడననియు, నా ప్రియమైన పిల్లలారా అంటూ సంబోధించడంలోని ఆప్యాయత కనబరుస్తున్నాడు కూడ. వారు అతని సందేశం విని దానికి విధేయులవ్వాలని కూడ వారిని కోరుకుంటున్నాడు. ఇంతకంటె యింకేం కావాలి.

## చర్చనీయాంశాలు

యోహాను 1వ పత్రిక యొక్క ప్రాముఖ్యమైన అంశము లేక సందేశం ఏమిటో గుర్తించుట కష్టమైన పని. ఒకవేళ యితరులు దానికి అడ్డు తగులుతారేమో అన్న ఉద్దేశంతోనేమో ఈ పత్రికలో అనేక విషయాలపై ఉద్ఘాటించడం జరిగింది:

1. సరైన బోధ (సిద్ధాంతం), యేసు క్రీస్తును గూర్చియు, ఆయన దేవుని కుమారుడనియు.
2. ప్రేమ.
3. తెలిసుకొనియుండుట, స్పష్టత కలిగియుండుట.
4. పాపం చేయకుండ యుండుట, మరియు నీతియుక్తంగా జీవించుట.
5. సహవాసం.

ఈ పాఠం ప్రారంభంలో చెప్పినరీతిగా, యోహాను ఆయా అంశాలను మరలమరల పునరావృతం చేస్తున్నాడు. అతని విధానం చూస్తే ఒక స్వర కల్పన చేసే విధ్వాంసునివలె ఆయా ముఖ్యాంశాలను మరలా మరలా ఉచ్చరిస్తూ స్వరసమ్మేళం చేస్తున్న విధంగావుంది.[13]

## సంక్షిప్తంగా

యోహాను 1వ పత్రికలోని అంశాలను సంక్షిప్తరించడానికి రచయిత చేసిన ప్రయత్నం చూస్తే ఈ పత్రికలో ముందుకు సాగుచున్న ప్రతి పేరాలను గుర్తిస్తూ ఒక విషయ సూచికను లేక జాబితాను తయారు చేసినట్లు కనబడుతుంది. ఈ పత్రికలో లేక పుస్తకంలో ఆయా ముఖ్యాంశాలు మరలామరలా ఎలా పునరావృతం చేయబడినదో ఈ క్రింద వ్రాయబడిన రీతిగా వివరించడానికి ప్రయత్నించబడినది:[14]

1:1–4 – పరిచయం: యేసు నిజంగా మానవుడు అనడం గురించి అపొస్తలులు యిస్తున్న సాక్ష్యం.
*అంశం: యేసు క్రీస్తును గూర్చిన నిజమైన సిద్ధాంతం.*

1:5–2:2 – ఎవరైతే రక్షించబడియున్నారో వారు ఎంతో నీతియుక్తంగా బ్రతకాలి. పాపం చేయకుండ ఉండాలి, కాని ఒకవేళ పాపం చేస్తే వారు క్షమించబడగలరు.
*అంశం: నీతి జీవితం.*

2:3–6 – నీతియుక్తంగా జీవించడం అంటే, దేవుని ఆజ్ఞకు విధేయులగుట.

*అంశం: నీతి జీవితం.*

2:7-11 – నీతియుక్తంగా జీవించడమంటే ఒకరినొకరు ప్రేమించుచుండవలెను.
*అంశం: ప్రేమ.*

2:12-14 – విరామం: యోహాను ఎవరినుద్దేశించి వ్రాస్తున్నాడో వారి గుణలక్షణాలు కనిపిస్తున్నాయి.

2:15-17 – క్రైస్తవులు లోకాన్ని ప్రేమించకూడదు.
*అంశం: నీతి జీవితం.*

2:18-29 – అబద్ధ బోధకులు, అబద్ధ బోధలపట్ల క్రైస్తవులు ఎలా వ్యవహరించాలి? "మీకు బోధించబడినదాంట్లో కొనసాగండి, నీతిని అభ్యసించండి."
*అంశం: యేసు క్రీస్తును గురించిన నిజమైన సిద్ధాంతం.*

3:1-10 – క్రైస్తవులు పాపం చేయుటను విడనాడి, నీతిగా జీవించాలి.
*అంశం: నీతి జీవితం.*

3:11-18 – ఒకరినొకరు ప్రేమించుట నీతి జీవితం కలిగియుండుట.
*అంశం: ప్రేమ.*

3:19-24 – మనము ఒకరినొకరం ప్రేమించడం అనే దేవుని ఆజ్ఞను పాటించినట్టయితే మనకు గొప్ప నిశ్చయతవుంటుంది.
*అంశం: నిశ్చయత.*

4:1-6 – హెచ్చరిక: యేసు క్రీస్తు శరీరధారిగా రాలేదని అబద్ధ బోధకులు బోధిస్తున్నారు.
*అంశం: యేసు క్రీస్తును గూర్చిన నిజమైన సిద్ధాంతము.*

4:7-21 – ఒకరినొకరు ప్రేమించుకొనుట.
*అంశం: ప్రేమ.*

5:1-5 – సహోదరులను ప్రేమించుట, మరియు దేవుని ఆజ్ఞలకు శిరసావహించుట మరియు యేసు క్రీస్తునందు విశ్వాసముంచడం ద్వారా మనకు నిరీక్షణ లభిస్తుంది,
*అంశం: నిశ్చయత.*

5:6-12 – యేసు క్రీస్తు దేవుని కుమారుడన్న సత్యానికి సాక్షులను పేర్కొనడం.
*అంశం: యేసు క్రీస్తును గూర్చిన నిజమైన సిద్ధాంతము.*

5:13-17 – మనకు నిత్య జీవము ఉన్నదన్న నిశ్చయత ఉంటుంది మరియు మన ప్రార్థనలు దేవునికి వినబడినాయి.
*అంశం: నిశ్చయత.*

5:18-21 – ముగింపు మరియు సంగ్రహము: మనము దేవున్ని తెలుసుకోవచ్చు, మనము దేవునిలో ఉన్నామని, మరియు యేసు క్రీస్తు దేవుని కుమారుడని; మనం విగ్రహారాధన విడిచిపెట్టాలి.
*అంశం: నిశ్చయత.*

అంశాలను గురించి ఈలాంటి జాబితా తయారుచేయడంవల్ల అంశాలు మరలా మరలా నొక్కి చెప్పడంలోని ప్రత్యేకత కనబడుతుంది. ఉదాహరణకు యేసు క్రీస్తుని గూర్చిన నిజమైన

సిద్ధాంతం చూచినట్టయితే అది మనకు ఆదరణకరంగాను, నీతియుక్తంగాను జీవించాలి అనడానికి నిశ్చయతను గూర్చి ప్రోత్సాహపర్చు రీతిగా ఉన్నది.

ఇంకా ఈ విధానాన్ని ఆసక్తివంతంగా ప్రణాళికాబద్దంగా సిద్ధంచేయవచ్చు. 1 యోహాను పత్రిక గురించి ఒక రచయిత ఈ క్రింది విధంగా సంగ్రహించాడు:

I. పరిచయం (1:1–4).
II. వెలుగు చీకట్లు (1:5–2:2).
III. క్రీస్తును ఎరుగుటలోని పరీక్ష (2:3–11).
IV. ఈ పత్రిక వ్రాయడం వెనుక కారణాలు (2:12–14).
V. హెచ్చరిక: "లోకాన్ని ప్రేమించవద్దు" (2:15–17).
VI. "చివరి గడియలోని" అబద్ధాలు (2:18–27).
VII. నమ్మకతతో నిలిచియుండడంలోని ఆశీర్వాదాలు (2:28–3:3).
VIII. పాపం మరియు నీతిని గూర్చిన సత్యం (3:4–9).
IX. ప్రేమ చూపుటద్వారా దేవుని బిడ్డగా ప్రత్యక్షమవుతావు (3:10–23).
X. సత్య సంబంధమైన ఆత్మ మరియు అబద్ధపు ఆత్మ (3:24–4:6).
XI. హెచ్చరిక: "ఒకరినొకరు ప్రేమించుడి" (4:7–5:4).
XII. దేవుని కుమారుని నమ్మడంలోని స్పష్టత (5:5–13).
XIII. ప్రార్థనలో నమ్మకం (5:14–17).
XIV. వాస్తవాల సంగ్రహ ముగింపు (5:18–21).[15]

### ఉద్దేశం

తన పత్రికపట్ల యోహాను అనేక ఉద్దేశాలు కలిగియున్నాడు. అతని పాఠకులు "మనతో సహవాసం కలిగియుండడానికి" (1:1–3), "మన సంతోషం పరిపూర్ణమగునట్లు" (1:4), పాఠకులు "పాపం చేయకుండునట్లు" (2:1) "నిత్యజీవం" వారు కలిగి జీవించడానికి (5:13) యోహాను వ్రాస్తున్నాడు. యోహాను రెండు ప్రాముఖ్యమైన కారణాలను, ఎదురుచూస్తున్న రెండు ఫలితాలను గురించి యోహాను వ్రాస్తున్నాడు[16]:

> (1) తాను ఏమి ఎరిగియున్నాడో దాన్ని తన పాఠకులు కూడ తెలుసుకొనియుండాలని యోహాను ఉద్దేశం. తద్వారా వారు యోహానుతోను మరియు యితర క్రైస్తవులతోను సహవాసం కలిగియుంటారని, వారు దేవునితోను మరియు క్రీస్తుతోను సహవాసం కలిగివుంటారని, దీనికి ఫలితంగా, వారు ఆ జ్ఞానాన్ని అంగీకరిస్తారు, అప్పుడే యోహాను యొక్క సంతోషం పరిపూర్ణమవుతుంది.
>
> (2) వారు పాపం చేయకుండ ఉండునట్లు యోహాను వ్రాసినాడు. క్రీస్తు యొక్క వ్యక్తిత్వాన్ని వారు సంపూర్తిగా గ్రాహ్యం చేసుకున్నట్టయితే వారు పాపానికి దూరంగా ఉంటారు, దాని ఫలితం ఏమనగా వారికి నిత్య జీవం ఉన్నదన్న నిశ్చయత కలిగి జీవించడం జరుగుతుంది.

యేసు క్రీస్తు దేవుని కుమారుడు అని క్రైస్తవులు నమ్మవలసియున్నది (స్పష్టంగా నమ్మాలి సుమా!) మరియు అదే నమ్మకంతో వారి జీవితాలు అదే ప్రమాణాలతో జీవించాలి (నీతిగా

జీవించాలి సుమా!).

సంక్షిప్తంగా యోహాను మొదటి పత్రిక యొక్క ముఖ్య ఉద్దేశం యేసే క్రీస్తు అయి ఉన్నాడని పాఠకుల్లో స్పష్టమైన నమ్మకం కలిగించడానికే. అంతేకాక వారు ఒకరినొకరు ప్రేమించుకొనుట ద్వారాను పాపమును ద్వేషించుట ద్వారాను వారికి నిత్య జీవము కలదనే నిశ్చయత చేకూర్చడానికే ఉద్దేశించబడింది.

## చరిత్రాత్మక స్థితి

ఈ ఉత్తరం వ్రాయడానికి ఏ చారిత్రాత్మక పరిస్థితులు కారణమాయెను? ఈ క్రింద ఉదహరించబడిన రీతిగా, యోహాను ఎదుర్కొన్న పరిస్థితి ఒక కారణమైయుంటుంది. కొందరు అబద్ధ బోధకులు అనగా జ్ఞాన తత్వవాదులు అనే తెగకు చెందినవారు బాగా విస్తారంగా ఆ ప్రదేశాల్లో తిరగడం ప్రారంభించారు, ఇతర బోధలతో పాటు వీరు ఆత్మ ఎంతో మంచిదని శరీరపరమైయ్యింది చాల చెడ్డదని బోధించారు.[17]

కొందరు అబద్ధ బోధకులు అనగా (Gnosticism) నాస్టిసిజమ్ అన్న తెగకు చెందినవారు బాగా విస్తారంగా ఆ ప్రదేశాల్లో తిరగడం ప్రారంభించారు, ఇతర బోధలతోపాటు వీరు ఆత్మ ఎంతో మంచిదని శరీరపరమైయ్యింది చాల చెడ్డదని బోధించారు.

*యేసు సంపూర్ణమైన మానవుడు అనేది అంగీకరించబడలేదు.* వారి బోధల్లో ఒక భాగం ఏమంటే, యేసు ఒకే సమయంలో దేవుడును అదే సమయములో నిజమైన మానవునిగా ఉండలేదని చెప్పబడుతుంది. అందువల్ల ఆయన నిజమైన మానవుడు అన్న విషయాన్ని వారు అంగీకరించరు, భౌతికమనబడినది చెడు అని వారి ఉద్దేశం. కాబట్టి *దేవుడనబడినవాడు శరీరధారికాలేడని* వారు అంటారు, బహుశ, వారు డోసిటిజమ్ అన్న విధానాన్ని బోధించినవారుగా ఉన్నారు. అనగా, దేవుని కుమారుడు నిజంగా శరీరధారికాలేదని అదేదో "ఊహ" మాత్రమేనని బోధించబడింది.[18]

*పవిత్రమైన జీవితము అంతగా అవసరమైనది కాదు.* దీని ద్వారా స్పష్టమవుతున్న విషయం ఏమిటంటే, క్రైస్తవులు పవిత్రత, విధేయత, ప్రేమ సంబంధమైన జీవితాలు జీవించే అవసరం లేదని వారు బోధించినట్లు ఉంది. మరొక విషయం మనిషి యొక్క నడవడి బాహ్య ప్రపంచంలో ఎలా ఉన్నప్పటికి అతని ఆత్మీయ జీవితం ఏ విధంగా కూడ దెబ్బ తినదు అంటూ (ఈ జ్ఞాన తత్వవాదులు) బోధిస్తున్నట్టు ఉంది.[19]

*ప్రేమ అంత ప్రాముఖ్యమైనది కాదు.* ఒక వ్యక్తి ఎలా జీవించినప్పటికి అతనికి దేవునికి మధ్య ఎలాంటి విభేదాలు చోటుచేసుకోవు, అంటే ప్రేమ అనేదాన్ని వారు ఎంతో తక్కువ చూపు చూచినట్లే, అది ప్రాముఖ్యము కాదని చెప్పినట్లే. బహుశ, వారు ప్రేమ లేనితనంగా వ్యవహరించినట్లే.[20] యిలాంటి బోధలు యోహాను గమనించినా గమనించకపోయినా అతడు మాత్రం ఒకనినొకడు ప్రేమించుకొనుడి అంటూ ఖచ్చితంగా చెప్పడం ఎంతో వాస్తవమైనది. (1 యోహాను 2:9-11; 3:11-23; 4:7-21 చూడు.)

*ఎంతో "ప్రత్యేకమైన జ్ఞానము" అవసరమైయున్నది.* వారు బోధిస్తున్నది వారికున్న ప్రత్యేకమైన జ్ఞానంలోని ఒక భాగం మాత్రమేనని. అలాంటివారే, "తెలిసిన" వారై ఉంటున్నారు. (నాస్టిసిజమ్ అనేది గ్రీకు పదంనుండి వచ్చింది, దానికర్థం "తెలుసుకొనుట" అని.) ఇలాంటి సందర్భంలో వీరి గొప్ప వైఖరిపట్ల క్రైస్తవులు ఎంతో తగ్గింపుతో తలదించుకున్నంత

పరిస్థితిలోయున్నందున అలాంటి వారినుద్దేశించి యోహాను వ్రాస్తున్నాడు.[21] ఈ తప్పుడు బోధకుల వైఖరి – ఎలావుందంటే, (a) వారికి ఎంతో జ్ఞానమున్నదని, (b) యేసు మాత్రం దేవుడు మానవుడు (దైవమానవుడు) కాదని, (c) ఎవరు ఎలా బ్రతికినా పరవాలేదు అని, (d) సహోదర ప్రేమవున్నా లేకపోయినా ఫర్వాలేదు – అనే ఉద్దేశం క్రైస్తవులను సందేహాస్పదంలో ఉంచింది. అలాంటప్పుడు అసలైన సత్యాన్ని వారేం తెలుసుకోగలరు. యేసు నిజంగా దేవుడు, నిజంగా మానవుడు అన్న విషయం నిజమేనా అదలావుండడానికి కుదురుతుందా? అన్న అనుమానం. ఒకవేళ అది నిజమే అనుకున్నా అలా కుదురుతుందా? ఆ "ప్రత్యేకమైన జ్ఞానం" ఉంటేనే పరలోకానికెళతారా, అర్హులా? అంటూ అంటే ప్రోటో-నాస్టిక్స్ జ్ఞానం సరిపోతుందా?

యోహాను ఈ సందర్భంలో వారికి నచ్చజెప్పడానికే వ్రాస్తున్నాడు, "మీకు తెలిసింది అన్న సత్యాన్ని నిశ్చయంగా నమ్మి ఎంతో నిశ్చయతతో జీవించడం ఎంతైనా సాధ్యం. అంతేగాక మీరు పరలోకానికి వెళతారు అన్న నిరీక్షణ నిశ్చయత కూడ తప్పక కలిగియుండవచ్చు సుమా!" అంటూ నచ్చజెపుతున్నాడు. క్రైస్తవులు తప్పక తెలుసుకోవచ్చు అంటూ ఉద్ఘాటిస్తున్నాడు. ఇక్కడ "తెలుసుకొనుట" అనే పదం [*ginosko*] "డినొస్కో" అనే పదంనుండి మరియు [*oida*] అనే పదాలనుండి అనువదించబడి. 1 యోహాను పత్రికలో ముప్ఫైసార్లకంటె పైగా వాడబడినది. ఈ పత్రికలోని అంశాలన్నింటిని కలిపి సంక్షిప్తంగా చెప్పాలంటే, దానంతటికి "నిశ్చయత"[22] అనే ఒక్క మాట సరిపోతుంది. ఈ నిశ్చయత అనే మాటకు ఎంతో సరళమైన అర్థాన్ని ఏ వచనాలు చెప్పనంతగా 1 యోహాను 5:13వ వచనం మాత్రం చెప్పుచున్నది: "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను."[23]

---

సూచనలు

[1]ఒక పత్రిక అంటే ఉత్తరం అని. ఈ పత్రికలు "కథోలిక్" పత్రికలు అంటే "సమాన్యమైన" సర్వ జనసమ్మతమైనవి. ఈ కోవకు చెందని యితర పత్రికలు యాకోబు, 1 మరియు 2 పేతురు మరియు యూదా పత్రికలు. [2]"సాధారణమైన పత్రికలు" వ్రాయబడిన ఉద్దేశమేమంటే, ప్రభువు సంఘం అనబడిన దానికి వ్రాయబడినవి అంతేగాని ఒక స్థానిక సంఘాన్ని ఉద్దేశించిగాని లేదా ఒక వ్యక్తిని ఉద్దేశించిగాని వ్రాయబడినవి కావు. ఎలావున్నా వివరించబడిన వివరణలు ప్రతి పత్రికలో అదేవిధంగా లేవు, విభిన్నంగావున్నాయి సుమా! పౌలు వ్రాయని పత్రికల వివరణకూడ యీ విభాగాల్లోవున్నాయి. అవి పౌలు వ్రాయలేదు. [3]"… ఇక్కడ రచయిత ఎవరో సూచింపబడలేదు, ఎవరిని ఉద్దేశించి వ్రాశాడో చెప్పబడలేదు, లేదా ఉత్తరంలోని ముగింపు శుభములు కూడ కనిపించవు" (F. F. Bruce, *The Epistles of John: Introduction, Exposition and Notes* [N.p.: Pickering & Inglis, 1970; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 25. [4]1 యోహాను 1:4; 2:1, 7, 8, 12–14, 21, 26; 5:13. [5]D. A. Carson, Douglas J. Moo, and Leon Morris, *An Introduction to the New Testament* (Grand Rapids, Mich.: Zondervan, 1992), 445. [6]"ప్రమాణికత్వం" అనేదాన్ని బట్టి చూస్తే అవి ప్రేరేపించబడి వ్రాయబడిన పుస్తకాలా, లేదా అనే ప్రశ్న గూర్చిన చర్చ ఎంతో ప్రోత్సహించబడి లిఖించబడినవి, అధికార ప్రాయమైన దైవ ప్రేరేపణచే వ్రాయబడినవి బైబిల్లో చేర్చబడినవి. [7]Everett F. Harrison, *Introduction to the New Testament* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 412. In contrast, Eusebius indicated that some had questioned the inclusion of some of the other General Epistles in the canon. (Eusebius *Ecclesiastical History* 3.24.) [8]Allen Black, *An Outline of New Testament Introduction* (Memphis, Tenn.: Harding University Graduate School of Religion, 1994), 45; Eusebius 3.39. [9]Black, 45. "Striking smililarities in theme, vocabulary and syntax" were discussed

in Carson, Moo, and Morris, 447; this similarity of “subject matter and syntax” was also noted in John R. W. Stott, *The Epistles of John,* The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1960), 17-19. [10]Bruce M. Metzger and Roland E. Murphy, eds., “Introduction to The First Letter of John,” *The New Oxford Annotated Bible with the Apocryphal/Deuterocanonical Books* (New York: Oxford University Press, 1991), 349.

[11]Carson, Moo, and Morris, 450. [12]Black, 46. [13]1 యోహాను పత్రిక మీద ఒక విమర్శకూడ దానిలోని అంశాలను వివరించడంలో అదే ప్రకారమైన అలంకార సూచనను వాడుకున్నాడు: “1 యోహాను పత్రికలోని అంశాలు ఒకదానికొకటి పొందిక కలిగియుండడం ఎంతో అభినంద దాయకము. ఇది ఒక సంగీత స్వరకల్పన చేయు సంగీత విధ్వాంసుడు అనుసరించే విధానంగా ఉంది. అతడు కొన్ని కొన్ని సంగీత స్వరాలను మరలా మరలా పునరావృతం చేస్తూ ముక్తాయిస్తూ ఎంతో శ్రావ్యంగా వినసొంపుగా చేస్తాడు. అలాగే కొన్ని కొన్ని వాక్య భాగాలను యోహాను అలాగే పొందిక చేస్తున్నాడు ... : A. Faith/doctrine ... B. Sin/obedience. ... C. Assurance. ... D. Love ...” (Thomas F. Johnson, *1, 2, and 3 John,* New International Biblical Commentary [Peabody, Mass.: Hendrickson Publishers, 1993], 15). [14]పైన పేర్కొనబడిన ఐదు అంశాలలో “సహవాసం” అనేది యివ్వబడిన జాబితాలో కనుపించదు. ఏదెలావున్నా, దేవునితో సహవాసం కలిగియుండుట అనే దాని గురించి ప్రత్యేకంగా చెప్పబడకుండానే చెప్పినట్లు ఈ పుస్తకంలో ఎంతో వివరణాత్మకంగా కనబడుతున్నాయి. ఆ వివరణ ప్రతి విభాగంలో కనుపిస్తుంది. ప్రాముఖ్యంగా 1వ అధ్యాయంలో. (“సహవాసం” [*koinonia*] అనే పదం యోహాను 1:3, 6, 7.) [15]Adapted from David White, “The Letters of John: An Introduction,” *Denton Lectures* (1987), 30. [16]ఉదాహరణకు, 1 యోహాను 3:23. [17]రెండవ చిత్రీకరణ ఎలాంటి పరిస్థితిలో యోహాను ఎవరిని ఎలా సంబోధిస్తున్నాడంటే, సంఘంలో మరియు సంఘాల్లో ఉన్న కొన్ని దురాగతలనుద్దేశించి అన్నట్టుంది. (Bruce, 27; Johnson, 5-15.) 1 యోహాను 2:19లో “వారు మనలనుండి బైటకు వెళ్ళినవారే” అనే మాటను కొంతమంది విమర్శకులు ప్రత్యేకంగా ఎత్తి చూపించారు, అంటే ఆ రోజుల్లో సంఘం లేక సంఘాల్లో విభజనలు జరుగుచున్నట్లే. ఈ విభేదాలను ఉదహరిస్తూ వారు ఈ పత్రిక ఎందుకు రాయబడిందన్న విషయాన్ని చెబుతారు (1) సహవాసాన్ని విడచి వెళ్ళిపోయిన వారిని నిందిస్తూ వారు యింకా నాయకత్వాన్ని జరుపుకోవడం గురించి జాగ్రత్త అని గట్టిగా హెచ్చరిస్తున్నారు మరియు (2) ఎవరైతే సహవాసాన్ని విడిచిపెట్టినారో వారైనా కలిసికట్టుగా జీవించి ఒకర్నొకరు ప్రేమించుకోవాలని. ఇంతవరకు చెప్పబడింది యీ జరిగిన వాస్తవాలన్నింటికి సరిగ్గా సరిపోతుంది. [18]2:22, 23; 3:15; 4:1–6; 5:1, 5–12, 20, 21 చూడు. [19]మనం ఈ క్రింది వాక్య భాగాలను అర్థం చేసుకోడనికి పనికొస్తుంది 1:5–10; 2:3–6, 15–17, 29; 3:3–10, 24; 5:17, 18. [20]ఈ నాస్టిక్ తెగవారిలోని ఒక చెడ్డ గుణం “ప్రేమ లేనితనం” అంటూ స్టాట్ అను పండి తుడు చెబుతున్నాడు. భాగా జ్ఞానవంతులనబడినవారి ఆత్మీయ స్థాయిలో బాగా ఎదిగినవారు, ఆత్మీయ “లోతులు” అంటే ఏంటో తెలిసినవారు సైతం ఎంతో విఱ్రవీగుతూ సంఘాల్లో సామాన్యమైన క్రైస్తవులను తక్కువ చూపు చూడడం జరుగుతుంది (Stott, 48).

[21]“క్రైస్తవులు” కించపరచబడినట్లు బాధపడినారు మరియు ఆత్మీయంగా సవాలు చేయబడుతున్నారు అంటే ఆత్మీయత అసలు లేనివారుగా (Carson, Moo, and Morris, 452). [22]“ఈ పత్రిక అంతటికి అతి ప్రధాన అంశం క్రైస్తవ స్థిరత్వం” అని స్టాట్ వ్రాశాడు (Stott, 50). “స్థిర నిశ్చయతకు ప్రోత్సాహానికైన సందేశమిది” అంటూ బ్రూస్ వ్రాస్తున్నాడు (Bruce, 25). [23]ఇక్కడ పునర్నిశ్చయతకు సంబంధించిన సందేశాన్ని 1 యోహాను 2:3, 24బి; 3:14ఎ, 18, 19, 24బి; 5:2 చూడు.